ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈరోజు నుండి ప్రారంభ మవుతాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులపై చర్చించి, ఆమోదించనున్నారు.

2. ప్రపంచంలోనే అతిపెద్ద అమూల్ పెరుగు తయారీ కేంద్రా నికి హోం మంత్రి అమిత్ షా నిన్న శంకుస్థాపన చేశారు.

3. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద హైడ్రోజన్ తో నడిచే 70 భారీ వాహనాలను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

4. న్యూయార్క్ లోని న్యూజెర్సీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అర్జెంటీనాపై స్పెయిన్ 1-0 తేడాతో విజయం సాధించి , ఫిఫా ప్రపంచకప్ 2026 ఛాంపియన్‌గా నిలిచింది.

**PARLIAMENT SESSION**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈరోజు నుండి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగే ఈ 25 రోజుల సమావేశాల్లో మొత్తం 19 సిట్టింగ్‌లు ఉంటాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులపై చర్చించి , ఆమోదించనున్నారు. ఈరోజు లోక్‌సభలో 'సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు 2026', రాజ్యసభలో 'జాతీయ గౌరవానికి భంగం

కలిగించకుండా నిరోధించే సవరణ బిల్లు 2026' చర్చకు రానున్నాయి. వీటితో పాటు జనన మరణాల నమోదు సవరణ బిల్లు , ఆదాయపు పన్ను సవరణ బిల్లు , సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సవరణ బిల్లు 2026 పై కూడా చర్చ జరుగుతుంది.

సమావేశాల ప్రారంభం నేపథ్యంలో నిన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. దీనికి 40 రాజకీయ పార్టీల నుండి 50 మందికి పైగా నాయకులు హాజరయ్యారు. పార్లమెంట్ సజావుగా సాగేలా సహకరించి , కీలక అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరపాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్ని పార్టీలను కోరారు.

బైట్ ... కిరణ్ రిజీజు, కేంద్ర మంత్రి

అలాగే, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన నిన్న బిజినెస్ అడ్వైజరీ కమిటీ BAC సమావేశం జరిగింది. సభలో జరగాల్సిన శాసనసభాపరమైన పనులపై ప్రభుత్వం , వివిధ పార్టీల సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటిస్తూ , అర్థవంతమైన చర్చలు జరపడం చాలా ముఖ్యమని ఓం బిర్లా తెలిపారు.

NSD

**AMIT SHAH KOLKATA**

ప్రపంచంలోనే అతిపెద్ద అమూల్ పెరుగు తయారీ కేంద్రా నికి హోం మంత్రి అమిత్ షా నిన్న శంకుస్థాపన చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా హౌరా జిల్లాలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద 14 గోదాములకు శంకుస్థాపన , రెండు గోదాములను ప్రారంభించడంతో పాటు 'WBeRCS' సహకార పోర్టల్‌ను ఆవిష్కరించారు. క్యాబ్ డ్రైవర్ల సాధికారత కోసం 'కోఆపరేటివ్ భారత్ టాక్సీ ' పథకంపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ...

బైట్ ... అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

ముఖ్యమంత్రి సువేందు అధికారి నాయకత్వంలో బెంగాల్ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు, ముఖ్యమంత్రి సువేందు అధికారి, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాంతిభద్రతలపై సమీక్షించారు. సిలిగురిలో కొత్త క్రిమినల్ చట్టాలు, సరిహద్దు భద్రతపై చర్చించి, బీఎస్ఎఫ్ జవాన్లతో ముచ్చటించారు. కోల్‌కతా నేషనల్ లైబ్రరీలో 'మ్యూజియం ఆఫ్ వర్డ్'ను ప్రారంభించారు.

NSD

## CISF - COAL

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం -CISF గత మూడు వారాలుగా బొగ్గు గనుల పరిధిలో జరిపిన ముమ్మర తనిఖీల్లో కోటి రూపాయల విలువైన, చట్టవిరుద్ధంగా తవ్విన, నిల్వ ఉంచిన 1,700 మెట్రిక్ టన్నుల కు పైగా బొగ్గును స్వాధీనం చేసుకుంది. ఈ తనిఖీల్లో భాగంగా 84 వాహనాలను సీజ్ చేయడంతో పాటు, బొగ్గు అక్రమ రవాణా, మైనింగ్‌కు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం తర్వాతే ఈ చర్యలను తీవ్రతరం చేసినట్లు CISF తెలిపింది. దేశంలోని బొగ్గు వనరుల అక్రమ తవ్వకాలు, దొంగతనాలకు అడ్డుకట్ట వేస్తూ "జీరో కోల్ లీకేజ్" సాధించడానికి నిర్దిష్ట కాలపరిమితితో కూడిన చర్యలు చేపట్టాలని హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. బొగ్గు సరఫరాలో లీకేజీలను అరికట్టడానికి, నేరగాళ్ల బారి నుండి విలువైన ఖనిజ వనరులను రక్షించడానికి ఈ సమన్వయ చర్యలు కొనసాగుతున్నాయని CISF పేర్కొంది.

NSD

### JOSHI-GREEN HYDROGEN MISSION

నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద హైడ్రోజన్ తో నడిచే 70 భారీ వాహనాలను ప్రవేశపెట్టేందుకు, అలాగే వాటి కోసం 16 ఇంధనం నింపే కేంద్రాల ఏర్పాటుకు 12 పైలట్ ప్రాజెక్టులను మంజూరు చేసినట్లు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. దేశాన్ని

స్వచ్ఛమైన, స్థిరమైన రవాణా భవిష్యత్తు వైపు నడిపించడంలో హైడ్రోజన్ కీలక పాత్ర పోషిస్తోందని సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. దేశంలోని హైవేలు, పట్టణ రవాణా కారిడార్లలో ఉద్గారాలు లేని రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి ఈ పైలట్ ప్రాజెక్టులు మార్గం సుగమం చేస్తున్నాయని, దేశవ్యాప్తంగా పలు వ్యూహాత్మక మార్గాల్లో వీటిని అమలు చేస్తున్నామని చెప్పారు. స్వచ్ఛమైన, స్థిరమైన, స్వావలంబన కలిగిన భవిష్యత్తును సాధించడం కోసం భారతదేశం బలమైన గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోందని జోషి తెలిపారు.

NSD

**ద్రౌపది ముర్ము**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిన్న మోల్డోవా, ఉత్తర మాసిడోనియా , రొమేనియా దేశాల పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ మూడు యూరోపియన్ దేశాల పర్యటన ద్వారా ఆయా దేశాలతో భారత్ ద్వైపాక్షిక సంబంధాలకు మరింత ఊతం లభిస్తుందని భావిస్తున్నారు.

NSD

**FIFA WORLD CUP**

న్యూయార్క్ న్యూజెర్సీ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాపై స్పెయిన్ 1-0 తేడాతో విజయం సాధించి , ఫిఫా ప్రపంచకప్ 2026 ఛాంపియన్‌గా నిలిచింది. నిర్ణీత 90 నిమిషాల ఆటలో ఇరు జట్లు ఎలాంటి గోల్స్ చేయలేకపోయాయి. ఆ తర్వాత ఎక్స్ ట్రా టైమ్‌లో స్పెయిన్ ప్లేయర్ ఫెర్రాన్ టోరెస్ 106వ నిమిషంలో అద్భుతమైన గోల్ చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ విజయంతో స్పెయిన్ పురుషుల విభాగంలో రెండో సారి ప్రపంచకప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది . అంతేకాకుండా, ఒకే సమయంలో పురుషుల, మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్ టైటిళ్లను కలిగి ఉన్న ఏకైక దేశంగా స్పెయిన్ చరిత్ర సృష్టించింది.

NSD

**CRICKET - IND VS ENG**

లండన్‌లోని లార్డ్స్ మైదానంలో  నిన్న రాత్రి జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో ఇంగ్లాండ్  27 పరుగుల తేడాతో భారత్ ను ఓడించి, 2-1 తేడాతో వన్డే సిరీస్‌ను  గెలుచుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగుల భారీ స్కోరు సాధించింది.  388 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా  50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 360 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇంగ్లాండ్ ఆటగాడు జాకబ్ బెథెల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా, జో రూట్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచారు.

**NSD**

**PM-OLYMPIAD**

58వ అంతర్జాతీయ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో నాలుగు బంగారు పతకాలు సాధించిన భారత బృందాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రపంచ స్థాయి పోటీల్లో భారతదేశానికి ఇదే అత్యుత్తమ ప్రదర్శన అని  మోదీ సామాజిక మాధ్యమ  వేదికగా పేర్కొన్నారు.

NSD

**SHUKLA:: AARTI MP-I 20.07.2026**

**PARLIAMENT SESSION**

The Monsoon session of Parliament will begin today. It will continue till 13th of August. The 25-day session will have 19 sittings. A report:

**V/C- ANUPAM**

***During the session, several important legislations are expected to be taken up for discussion and passage. Today the Lok Sabha is scheduled to take up the Supreme Court (Number of Judges) Amendment Bill 2026 and Rajya Sabha is scheduled to discuss the Prevention of Insults to National Honour (Amendment) Bill 2026. Apart from these Bills, Registration of Births and Deaths (Amendment) Bill, Income Tax (Amendment)***

***<u>Bill, Micro, Small and Medium Enterprises Development (Amendment) Bill, 2026 are also expected to be discussed during the Monsoon Session. ANUPAM MISHRA, AKASHVANI NEWS, DELHI.</u>***

On the eve of the Monsoon session, Government yesterday convened an all-party meeting at Parliament House. The meeting was chaired by Defence Minister Rajnath Singh. Over 50 leaders from 40 political parties attended the meeting.

Speaking to media after the meeting, Parliamentary Affairs Minister Kiren Rijiju urged all political parties to ensure the smooth functioning of Parliament and engage in constructive discussions on key issues.

**(BYTE : KIREN RIJIJU)**

Lok Sabha Speaker Om Birla yesterday chaired the meeting of the Business Advisory Committee of the Lok Sabha. During the meeting, members representing the Government as well as various political parties exchanged views on the legislative and other business proposed to be taken up during the Session. Mr Birla emphasized the importance of constructive deliberations, meaningful participation and adherence to the highest parliamentary traditions.

**ANUPAM MISHRA/MAIL/0409**

**SJA NP-I 19.07.2026**

**CISF - COAL**

The Central Industrial Security Force (CISF) has seized over one thousand seven hundred metric tonnes (MT) of illegally mined, stored or transported coal worth one crore rupees. This was seized during intensive operations conducted across coalfields under its security cover over the last three weeks. During the drive, CISF seized eighty four vehicles, and filed 21 direct complaint cases against persons involved in illegal mining and coal smuggling. CISF said that the intensified action follows a high-level review chaired by Union Home Minister Amit Shah. In the meeting the Ministry of Home Affairs directed focused and time-bound measures towards achieving “Zero Coal Leakage” and curbing illegal extraction, pilferage and organized theft of the country’s coal resources. It added that the ongoing campaign represents a coordinated effort to plug leakages in the coal supply chain and ensure that the country’s valuable mineral resources are protected from organized criminal networks.

**<><>SAMARTH/2233 HRS**

**SJA:MS NP-I 19.07.2026**

**AMIT SHAH KOLKATA**

Recalling the rich contribution of Bengal to the nation in every way including independence movement, religion, literature Union Home and Cooperation Minister Amit Shah has said that the then government of West Bengal has ruined the legacy of the Bengal. He stressed that Bharatiya Janata Party will make Bengal great again.

Amit Shah today laid the foundation stone virtually of Amul Bengal Diary's curd making facility at Sankrail in Howrah district in West Bengal from the Biswas Bangla Convention Centre in Kolkata. This is the world's largest curd making facility. Amit Shah said by buying cooperative products the people could contribute towards farmer's empowerment. Besides, Amit Shah distributed certificates to various cooperatives in West Bengal and virtually laid the foundation stone of 14 godowns of total 1400 metric tonnes capacity in 9 districts and inaugurated two godowns of 100 metric tonnes capacity each in Coochbehar and South 24 Parganas districts under the Rastriya Krishi Vikash Yojana RKVY. A cooperative portal WBeRCS has also been initiated by the Cooperative Minister. He informed that MoU has been signed between the Union government and the government of West Bengal for the implementation of cooperative Bharat Taxi scheme which will empower the cab drivers. He also mentioned that to check infiltration the Union government and state government are taking every steps and he expressed confidence that Bengal will find its glory under the Chief Ministership of Suvendu Adhikari. Earlier, Home Minister Amit Shah chaired a review meeting regarding the law and order situation in Bengal which was attended by West Bengal Chief Minister Suvendu Adhikari and other senior officials from police and civil administration. He also inaugurated the Museum of Word at the National Library in Kolkata today. Amit Shah held meetings on the implementation of new criminal laws and on border security in West Bengal including the Chiken's Neck and took stock of birth and death registration process in the state yesterday at Uttar Kanya in Siliguri yesterday. He participated in Prahari Sammelan at Jumagach BSF camp near Siliguri and interacted with BSF personnel and participated in the tree plantation programme at the BSF camp yesterday.

**<><><>KALYAN LAHA/KOLKATA/MAIL/2345 HRS**

**TRIPTI EP-I**

**19.07.2026**

**JOSHI-GREEN HYDROGEN MISSION**

Under the National Green Hydrogen Mission, 12 pilot projects have been sanctioned to deploy 70 hydrogen-powered heavy-duty vehicles, supported by 16 hydrogen refueling stations. Union Minister for New and Renewable Energy, Pralhad Joshi has said in a social media post that hydrogen is driving India's journey towards a cleaner and more sustainable transport future. He stated that these pilot projects are paving the way for zero-emission mobility across India's highways and urban transport corridors, covering multiple strategic routes across the country. Mr Joshi added that, under the leadership of Prime Minister Narendra Modi, India is building a robust green hydrogen ecosystem to achieve a cleaner, more sustainable, and self-reliant future.

**<><>ANUPAM/SAUMYA/1923**

**SHUKLA MP-I 20.07.2026**

**PM-OLYMPIAD**

Prime Minister Narendra Modi has congratulated the Indian team for securing four gold medals at the 58th International Chemistry Olympiad. In a social media post, Mr Modi said that this was India's best-ever performance at the prestigious global competition. He said that the team's brilliance, dedication and passion for science have made the entire nation proud.

Mr Modi also congratulated all four members of the Indian team for winning medals, including one gold, at the 37th International Biology Olympiad held in Vilnius, Lithuania. The Prime Minister expressed happiness and said that the Indian team had demonstrated exceptional knowledge in subjects such as Molecular Biology and Biochemistry, Animal Physiology, Animal Morphology and Systematics, and Plant Computational Biology. He added that this achievement will motivate countless young minds to study and excel in science.

**CB/AMAN/SAUMYA/0444**

**SHUKLA MP-II 20.07.2026**

**CRICKET - IND VS ENG**

In Men's Cricket, England beaten India by 27 runs in the third ODI and seal a 2-1 series win at Lord’s in London last night. England set a target of 388 runs for India. Chasing the target, visitors could score 360 runs for 7 in 50 overs. Opting to bat first, England scored 387 runs for the loss of three wickets in the allotted 50 overs. Jacob Bethell was declared PLAYER OF THE MATCH and Joe Root was adjudged PLAYER OF THE SERIES.

Visitors won the first match of the series with six-wickets at the Rose Bowl in Southampton. The hosts bounced back to level the series in Cardiff.

**CB/SJA/NET/0437**

**SHUKLA MP-II 20.07.2026**
**FIFA WORLD CUP**

Spain beat defending champions Argentina 1-0 in extra time to become FIFA World Cup 2026 champions. Spain substitute Ferran Torres scored in the 106th minute to give his team a 1-0 win over Argentina in the final at New York New Jersey Stadium last night. After a tense and fiercely contested 90 minutes ended goalless, Torres finally broke the deadlock in the 106th minute. The victory secured Spain's second men's FIFA World Cup title and their first since lifting the trophy in 2010. With its victory, Spain became the first nation to simultaneously hold the World Cup crowns in both men's and women's soccer.

The championship dethroned Argentina, which was trying to become the first repeat champion since Brazil in 1962. The defeat signalled the end of a remarkable era for Argentina and Lionel Messi, who guided his country to the 2022 FIFA World Cup title and Copa America triumphs in 2021 and 2024.

**ET/AGENCIES/0430**